జాతీయ తెలుగు దినపత్రిక


ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్

మంచిర్యాల - నిర్మల్ - కుమ్రంభీం - ఆసిఫాబాద్

గురువారం 9 జనవరి 2025 www.prajajyothinews.com పేజీలు :08





# రైతుల ఖాతాలలో 147 కోట్ల 24 లక్షల రూపాయలు జమ

# పదవ తరగతి పరీక్షలో ..
# 100% ఫలితాలు సాధించాలి




*నిర్మల్ అర్బన్ జనవరి 08 ( ప్రజా జ్యోతి )*

పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులను సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పదవ తరగతి పరీక్షలకు విద్యార్థుల సన్నద్ధం, కార్యాచరణపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో ఈ సంవత్సరం ప్రభుత్వ విద్యాసంస్థల్లో 9127 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాయనున్నారని, అందులో 4687 మంది బాలికలు, 4442 మంది బాలురని తెలిపారు. ఉత్తమ ఫలితాలు

# ప్రజల గొంతుక..
# ప్రజాజ్యోతి

- -ప్రజా జ్యోతి నూతన క్యాలెండర్ ఆవిష్కరణ
- -నిత్యం సమస్యలపై ఎక్కు పెట్టిన బాణం
- -ప్రజల బంధువు ప్రజలపత్రిక ప్రజా జ్యోతి
- -బోథ్ గడ్డపై గర్జిస్తున్న గళం



బోథ్, జనవరి 8 (ప్రజా జ్యోతి)
బోథ్ మండలంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో సుభాష్ చందర్ బుధవారం ప్రజా జ్యోతి నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుభాష్ చందర్ మాట్లాడుతూ ప్రజల గొంతుక ప్రజా జ్యోతి అని నిత్యం సమస్యలపై రాస్తూ ప్రజా బాహుళ్యంలో ఎక్కుపెట్టిన బాణంల దూసుకు పోతున్నది అని పేర్కొన్నారు. ప్రజల తరపున పోరాడుతూ ప్రజల బంధువు పత్రిక ప్రజా జ్యోతి అని తెలిపారు. బోథ్ గడ్డపై గర్జనల గర్జిస్తూ గర్వకారణంగా నిలుస్తున్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ అంకు మల్లేష్, ఆర్ ఐ సునీత, షేక్ అలీ, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల కు అందించే మెనూ లో శ్రద్ధ వహించాలి



# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

# అదిలాబాద్ పట్టణ అభివృద్ధికి కృషి

- ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్
- ఎమ్మెల్యే పాయల్ శంకర్



ఆదిలాబాద్ బ్యూరో జనవరి 8, (ప్రజా జ్యోతి)
అదిలాబాద్ పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామని ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. రూ 11 కోట్ల వ్య యంతో పట్టణంలోని పలు

## సోలార్ ప్లాంట్ కొరకు అనువైన స్థలాలను గుర్తించాలి



**నిర్మల్ అర్బన్ జనవరి 08 ( ప్రజా జ్యోతి )**

సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు అనువైన స్థలాలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సోలార్ ప్లాంట్ల స్థల సేకరణ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని మండలాల్లో అధికారులు సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు అనువైన స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. ప్రస్తుత విద్యుత్ ఉప కేంద్రాలకు సమీపంలోని ప్రభుత్వ భూములు, వినియోగానికి వీలుకాని భూములను గుర్తించి నివేదికలను సిద్ధం చేయాలన్నారు. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్ తదితర సంబంధ అధికారులందరూ సంయుక్త సర్వే నిర్వహించి సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు అనువైన భూముల్ని గుర్తించాలన్నారు. ఒక్కో సోలార్ ప్లాంట్ ఏర్పాటునకు ఐదు ఎకరాలకు పైగా భూమి అవసరమని తెలిపారు. సౌరశక్తి వినియోగాన్ని పెంచేందుకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహకాలని అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లాలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే చివరి అంకానికి చేరుకుందని తెలిపారు. ఇప్పటివరకు నిర్వహించిన సర్వే వివరాలను మండలాల వారిగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, ఆర్డీఓ రత్నకళ్యాణి, జెడ్పి సీఈవో గోవింద్, డిపిఓ శ్రీనివాస్, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఎడి ల్యాండ్ సర్వేయర్ సుదర్శన్, గిరిజన అభివృద్ధి అధికారి అంబాజీ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అటవీ శాఖ అనుమతులు తీసుకోవాలి.

**నిర్మల్ అర్బన్ జనవరి 8 ( ప్రజా జ్యోతి )** అటవీ అనుమతుల కొరకై పరివేష్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం రెవెన్యూ, అటవీ శాఖల అధికారులతో కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం లో పరివేష్ పోర్టల్ పై ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అటవీ ప్రాంతాలలో ఉన్న గ్రామాలలో బోర్లు వేయాలన్న, రోడ్లు వేయాలన్న, వంతెన నిర్మాణాలు ఇతర అభివృద్ధి పనులు చేపట్టడానికి అటవీ శాఖ అనుమతులు తీసుకోవాలని అన్నారు. దీనికోసం పరివేష్ పోర్టల్ ద్వారా అనుమతుల కొరకు దరఖాస్తు చేయాలన్నారు. తదనంతరం రాష్ట్ర స్థాయిలో లేదా జాతీయ స్థాయిలో సమస్య పరిష్కరించబడుతుందని అన్నారు. దీనికోసం రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.పోడు పట్టాలు కలిగిన రైతులకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలన్నారు.ఈ సమా వేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవోలు రత్నా కల్యాణి, కోమల్ రెడ్డి, జిల్లా అటవీ అధికారి నాగిని భాను, రెవెన్యూ, అటవీ శాఖ, ఎంపీ డివో లు, తదితరులు పాల్గొన్నారు.

# ఎండకు, ఎండుతూ,వానకు తడుస్తూ ఉన్న స్వామి విగ్రహం

- ఏకో నారాయణ స్వామి విగ్రహ స్థాపకుడు,
- కుబిరే లస్మన్న (పెంటాజీ లస్మన్న).
- విగ్రహం దర్శనం చేసుకుంటున్న భక్తులు.
- ప్రతిష్టాపన జరిగి 70 వసంతాలు అయిన అతి గతి లేదు.....

**ఇది ఏకోనారాయణ స్వామి ఆలయ పరిస్థితి.**






**-బజార్ హత్నూర్, ప్రజా జ్యోతి 8 జనవరి,**

బజార్ హత్నూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామం, కౌట పానాది (బండ్ల బాట ) కు మధ్యలో పంటపొలాల పక్కన పరుపు రాళ్ళలో 70 సంవత్సరాలనాడు ఒక మహా పూజారి ఆయుర్వేద పారంగతుడు కుబిరే లస్మన్న (పెంటాజీ లస్మన్న )అనే మహనీయుని చేత ఏకో నారాయణ స్వామీ విగ్రహం ప్రతిష్టాపన జరిగింది. ఎత్తు ప్రదేశం అయిన దీనికి సమీపంలో ఒక నీటి కొలను కూడా ఉండేదని స్థానిక పెద్దలు కొందరు తెలిపారు. ఈ దేవాలయం కు సమీపంలో డేరా అనే ఒక పురాతన గ్రామం ఉండేది. ప్రస్తుతం ఆ ఊరు కు శివారం వ్యవసాయం భూములు మెండుగా ఉన్నాయి. వేల ఎకరాలు సాగు భూములున్న రహదారి సౌకర్యం లేక వ్యవసాయం కుంటుపడిపోయింది.ఆ గ్రామం ప్రజలు వదలి వెళ్లారు. డేరా ఊరు డెసెర్టెడ్ గ్రామంగా మిగిలింది. డేరాకు దగ్గర గా మోహదా, సాకేరా, రాంనగర్, చింతల సాంగి తదితర గ్రామాలు ఉన్నాయి. ఈ ప్రాంతంలోని జనాలు ఈ ఏకో నారాయణునికి వచ్చి పూజలు, సేవలు చేస్తారు.కానీ ఈ గుడి విషయం పట్టించుకొనే వారు లేక అతిగతి లేకుండా ఉంది. విగ్రహం ప్రతిష్టాపన చేసినప్పుడు ఆ డేరా శివారు జనాలు నిత్యదూపదీప నైవేద్యం లు సమర్పయామి చేసి మొక్కులు మొక్కుకొనే వారు. ఏటా యజ్ఞాలు,జాతరలు జరిగేవి.పండుగలప్పుడు, పర్వదినాలలో, శనివారం రోజు ఈ ఏకో నారాయణ స్వామి వద్దకు భక్తులు తండో ప తండాలుగా వచ్చి మొక్కులు మొక్కుతూ పూజలు చేస్తారు. భక్తుల సౌకర్యం కోసం దేవాలయం వరకు రోడ్డు మార్గం అవసరం తప్పని సరి. బజార్ హత్నూర్ మండల కేంద్రం నుంచి కేవలం ఆరు కిలోమీటర్ల దూరం ఈ దేవాలయం ఉంది. కౌట పానాది వెంట కనీసం మట్టి రోడ్డు కూడా లేదు. బజార్ హత్నూర్ కుడి కాలువ నీరు కూడా బంగ్రేవ్ వాగు వరకు వెళ్లి కలుస్తాయి. రోడ్డు సౌకర్యం ఉంటే కాలువ పక్కన గల వ్యవసాయదారులు వారి పంట చేలకు ఎప్పుడు పడితే అప్పుడు వెళ్లుటానికి అవకాశం ఉంటది.స్వచ్ఛంద సంస్థలు, హిందూ జన సంఘాలు ముందుకు వచ్చి ఉడుతా భక్తిగా ఏకో నారాయణ స్వామి గుడి ని అభివృద్ధి చేయాలని భక్తులు కోరుతున్నారు.పురావస్తూ శాఖ వారు ఈ ప్రదేశం సమీపంలో గల కనక దుర్గ వాటర్ ఫాల్ ప్రదేశం సందర్శించిన సమయంలో ఈ దేవదేవుని ప్రస్తావన వచ్చినది.అయిన ఈ దిక్కు మళ్ళీ పట్టించుకొనే లేదని ఆరోపణలు వచ్చాయి.చుట్టురా వ్యవసాయం చేయువారికి ఆ స్వామి ఆశీస్సులు ఉన్నాయని రహదారి ఏర్పాటు జరిగినచో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు.సమీపంలో కనక దుర్గ జలపాతం ఉంది.ఈ ప్రాంతం పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి పర్చాలని డిమాండ్ ఉంది. పురావస్తూ వారు పరిశీలన చేసి వెళ్లారు. ఇక్కడ నుంచి ఆనవాళ్లు తీసుకెళ్లి సాలార్ జంగ్ మ్యూజియం లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలన సమయంలో తీసుకెళ్లినట్లు గిర్నూర్ గ్రామ పెద్దల ద్వారా తెల్సింది. సోషల్ ఫారెస్ట్ అధికారులు అప్పుడు దృష్టి పెట్టినప్పట్టికి తెలంగాణ ఏర్పాటు అయిన పిదప ఈ విషయం మరుగున పడిపోయినది.ఇప్పుడైనా ప్రస్తుత కాంగిరెసు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ ప్రాంతం పై దృష్టి పెట్టి దేవాలయం అభివృద్ధి కి దేవాధాయ శాఖ నిదులు కేటాయించి అభివృద్ధి పరుచలాని ఏకోనారాయణ స్వామి దేవాలయ పరిసరాలగ్రామాలప్రజలు కోరుతున్నారు.ఇంకోక విషయం ఏమనగా ఈ దేవాలయం కు దరి దాపులో బంగ్రేవ్ వాగు ఉంది. ఈ ఒడ్డున ముస్లింల దర్గా ఉంది. ఇది ఒక పెద్ద ఆకుమద్ది చెట్టుకింద ఉంది.పలువురు జనాలు ఈ దర్గా వద్ద ముస్లిం సంప్రదాయం ప్రకారం పూజలు చేసి, చిన్న పిల్లలకు పుట్టిన వెంట్రుకలు తీయడం మలీదా పండుగలు చేయడం చేస్తారు. ఎడ్ల బండ్లు, ద్విచక్ర వాహనాల పై వస్తారు ఈ వాహనాలు రావడం కూడా కష్టమైన పని, బజార్ హత్నూర్ మండల కేంద్రం లోని పద్మావతి కాలేజీ దగ్గర గల రెండు గొలుసుల పెట్టు వెడల్పుతో కౌట పానాది ఉంది. ఈ రహదారికీ ప్రభుత్వం చొరవతో రోడ్డు సౌకర్యం కల్పిస్తే బోథ్, బజార్ హత్నూర్ మండలాలకులింకు రోడ్డుసౌకర్యం కల్పిస్తే ఎంతో సౌకర్యం ఉంటుంది.

# మహిళ సాధికారతే ప్రభుత్వ ధ్యేయం



నిర్మల్ అర్బన్ జనవరి 08 ( ప్రజాజ్యోతి )
మహిళా సాధికారతే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్లు నెలకొల్పి వేయి మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య పరస్పర ఒప్పందం ఖరారయ్యిందని తెలిపారు. బుధవారం హైదరాబాద్ నుండి మ ంత్రులు సీతక్క, కొండా సురేఖ, ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సీఎండి కృష్ణ భాస్కర్ తదితరులతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బుధవారం ఆయా జిల్లాల కలెక్టర్లతో సోలార్ ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియపై ప్రగతిని సమీక్షించారు. ఐదు సంవత్స రాల వ్యవధిలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం సంకల్పించిందని, ఈ దిశగా మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందజేస్తు న్నామని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. ఈ ఆర్థిక చేయూతను మహిళా సంఘాలు సద్వినియోగం చేసుకుంటూ సమర్థవ ంతమైన వ్యాపార లావాదేవీలతో ఆర్థిక పరిపుష్టికి అధికారు లు తోడ్పాటును అందించాలని సూచించారు. సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు కోసం బ్యాంకుల ద్వారా మహిళా సంఘాలకు ఆర్థిక సహాయం ఇప్పించేలా చొరవ చూపాలన్నారు. మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ల ఏర్పాటుకు విద్యుత్ శాఖ రెడ్ కో ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలోనే వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో ఆసక్తి, అర్హత కలిగిన మహిళా సంఘాలను గుర్తించి, భూసేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం అందించే ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్లకు సూచించారు. సోలార్ ప్లాంట్ల ద్వారా ఒక మెగావాటు విద్యుత్ ఉత్పత్తికి నాలుగు ఎకరాల స్థలం అవసరం అవుతుందని, దేవాదాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని, పట్టణాలలో భారీ భవంతుల పైన సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటుకు, అందుబాటులో ఉన్న అవకాశాలను పరిశీలి ంచాలన్నారు. ప్రధానమంత్రి పీ.ఎం కుసుమ్ పథకం లో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ విద్యుత్ ఉత్ప్త చేసుకునే అవకాశం ఉన్నందున, ఈ దిశగా రైతులను చైతన్యం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అలాగే ,ప్రతి నియోజకవర్గంలో సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు, మినీ ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పా టు కోసం స్థల సేకరణ పై దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం కలెక్టర్లకు సూచించారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళ లు వ్యాపారం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, డిఆర్ డి ఓ విజయలక్ష్మి, డిటిడబ్ల్యూఓ అంబాజీ, అధికారులు, పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయుడిపై దాడి అత్యంత హేయమైన చర్య- టియుటిఎఫ్



నిర్మల్ టౌన్ డిసెంబర్,8(ప్రజాజ్యోతి)నిర్మల్ రూరల్ మండలంలోని వెంగ్వాపేట్ ఉన్నత పాఠశాల స్కూల్ కాంప్లెక్స్ గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఉల్లెంగల గజ్జారాంపై ఒక ప్రభుత్వ ఉద్యోగి నాకిడి ఆదిత్య దాడికి పాల్పడడాన్ని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టియుటిఎఫ్) నిర్మల్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తోడిశెట్టి రవికాంత్, వహీద్ ఖాన్ తీవ్రంగా ఖండించారు.వీరు వృత్తి నిబద్ధత కలిగిన వ్యక్తి అని,ఉపాధ్యాయ వృత్తి నిర్వహణలో ఉన్న ఉద్యోగి పై పాఠశాల లోకి వచ్చి దాడిచేయడం హేయమైన చర్య అని, ప్రభుత్వం దీన్ని తీవ్రంగా పరిగణించి దాడికి కారకులను శిక్షించాలని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

నార్నూర్ జనవరి 08(ప్రజా జ్యోతి ) ఆపదలో ఉన్న నిరుపేదలకు ఎప్పుడు అండగా ఉంటాము దివ్యశ్రీ ఫౌండేష న్ చైర్మన్ ధారవత్ ప్రవీణ్ నాయక్ ధారవత్ వనిత చేతు ల మీదుగా ఆర్థిక సాయంలి ఉట్నూర్ మండలంలోని హస్నాపూర్ గ్రామానికి మరణించిన రాథోడ్ వసంత్ కుటుంబాన్ని బుధవారం లిదివ్యశ్రీ ఫౌండేషన్ ధారావత్ ప్రవీణ్ నాయక్ వనిత పరామర్శించారు .ఆర్థికంగా వెనుకబడిన వారి కుటుంబాలకు ఎంతో కొంత సహాయం చేయాలని ఆలోచనా దృక్పథంతో తెర్వి కార్యక్రమానికి దివ్యశ్రీ ఫౌండేషన్ తరపున రూ. 7వేల విలువ గల నిత్యావసర సరుకులను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతుడి కుటుంబానికి దివ్యశ్రీ ఫౌండేషన్ ద్వారా అండగా ఉంటామని ఫౌండేషన్ ధారవత్ వనిత భరోసా నిచ్చారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన డీసీసీ అధ్యక్షులు



నిర్మల్ అర్బన్ జనవరి 08 ( ప్రజాజ్యోతి )
లక్ష్మణచంద మండల వడ్యాల్ గ్రామంలో మండల కేంద్రానికి చెందిన ఈనాడు దినపత్రిక విలేకరి గొడిసేర రాజేందర్ మాతృమూర్తి గొడిసేర భారతి అనారోగ్యంతో ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు కుచాడీ శ్రీహరి రావు బుధవారం వడ్యాల్ లో వారి నివాసంలో కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నారు. ఇందులో నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్లు సోమ భీమ్ రెడ్డి, ఈటల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు వోడ్నాల రాజేశ్వర్, మాజీ ఎంపీపీ నరేష్ రెడ్డి, నగేష్, కొట్టె శేకర్, తదితరులు ఉన్నారు.

## వైకుంఠ ఏకాదశిని విజయవంతం చేయాలి

### చైర్మన్ కొండా శ్రీనివాస్



నిర్మల్ టౌన్ డిసెంబర్,8(ప్రజాజ్యోతి)
ఈ నెల జనవరి10వ తేదీ శుక్రవారం రోజున వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారా దర్శన భాగ్యాన్ని భక్తులందరూ సద్వినియోగం చేసుకొని కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి కృపకు పాత్రులు కాగలరని దేవరకోట దేవస్థానం చైర్మన్ శ్రీ కొండ శ్రీనివాస్ గారు మరియు పాలకమండలి సభ్యులు నిర్మల్ జిల్లా పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలను కోరారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీ కొండా శ్రీనివాస్ గారు మాట్లాడుతూ భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేశామని ఉత్తర ద్వార దర్శనము శేష వాహన సేవలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యులు వద్దం నరేందర్, ఆరే చిరంజీవి, చెట్ పల్లి సంతోష్ ,గుల్లే చిన్న రాజన్న, జాదవ్ అనిత – భీంరావు ,దేవేందర్ గౌడ్, నవీన్ కుమార్ ఆలయ ఈవో కె.భూమయ్య మరియు ఆలయ అర్చకులు, సిబ్బంది తదిరులు పాల్గొన్నారు.

# నూతన గ్రామపంచాయతీలను ఏర్పాటు చేయండి



**బోథ్, జనవరి 8 (ప్రజా జ్యోతి)** –జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారిని కలిసిన ఆదివాసీలుబోథ్ మండలంలోని పార్డీ–బి గ్రామపంచాయతీ లోని ఆదివాసీ గ్రామాలైన టివిటి పల్లె, పరుపులపల్లె గ్రామాలను ఒక గ్రామ పంచాయతీగా, పార్డీ–కె గ్రామపంచాయతీలోని మామిడి గూడా, గొల్లాపూర్ గ్రామాలను ఒక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల పోతన్న ఆధ్వర్యంలో ఆదివాసీలు జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా పంచాయతీ అధికారి శ్రీలత లను కలిసి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి మాట్లాడుతూ అభివృద్ధికి దూరంగా ఉంటున్న ఆదివాసి గూడేలలో కనీస మౌలిక వసతులు కల్పించడానికి, ఆచార వ్యవహారాలు సాంస్కృతిని కాపాడటానికి, పారిశుద్ధ్యం, పాలనలో భాగస్వామ్యం కొరకు మరో 200 నూతన గ్రామపంచాయతీలు ఏర్పడనున్న నేపథ్యంలో నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటు చేయాలని కోరారు. దీంతో సానుకూలంగా స్పందించిన కలెక్టర్ డిపిఓ, ఎంపీడీవోలకు నూతన గ్రామ పంచాయతీల ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేస్త్రం లాలు రామ్, దత్తు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

# సైబర్ జాగృతి దివస్

**- డిజిటల్ అరెస్ట్ ల పై అవ గా హన**

**- మూడు కళాశాలలో అవగాహ న సదస్సులు నిర్వహించిన ఆ దిలాబాద్ సైబర్ బృందం**

**సైబర్ డి.ఎస్.పి హసీబుల్లా**



**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 8, (ప్రజా జ్యోతి)** ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో సైబర్ జాగృతి దివస్ ను నిర్వ హించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సన్రైస్ అకాడమీ, విజ్ఞాన్ పారామెడికల్ కళాశా ల,తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాలలో సైబర్ అరెస్ట్ ల పేరుతో ప్రస్తుత సమా జంలో జరుగు నేరాలపై పూర్తి అవగాహనను విద్యార్థులకు క ల్పించి చైతన్య పరచడం జరి గిందని తెలిపారు. అదేవిధంగా నేరాలు జరుగు పద్ధతిని విద్యా ర్థులకు వివరించారు. ఈ కార్య క్రమంలో సైబర్ క్రైమ్ సిబ్బంది సంతోష్, ఏసుదాస్ తదితరు లు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలో 100% ఫలితాలు సాధించాలి



**నిర్మల్ అర్బన్ జనవరి 08 ( ప్రజా జ్యోతి )**
పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులను సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పదవ తరగతి పరీక్షలకు విద్యార్థుల సన్నద్ధం, కార్యాచరణపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో ఈ సంవత్సరం ప్రభుత్వ విద్యాసంస్థల్లో 9127 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాయనున్నారని, అందులో 4687 మంది బాలికలు, 4442 మంది బాలురని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించేందుకు సంబంధిత విద్యా సంస్థలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. విద్యాసంస్థల్లో ఇప్పటికే సిలబస్ పూర్తయినందున రివిజన్ క్లాసులు నిర్వహించి విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలని సూచించారు. ప్రతి పాఠశాలలో సబ్జెక్టు టీచర్లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులను నైతికంగా ప్రోత్సహించడంతో పాటు తగిన గైడెన్స్ ఇవ్వాలన్నారు. విద్యార్థుల ప్రగతిని గమనించేందుకు తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించాలన్నారు. విద్యార్థుల హాజరు, అభ్యాసం, ప్రగతి పై నిరంతర పరిశీలన చేయాలని, ఉత్తమ ఫలితాలను సాధించేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ, సమష్టిగా కృషి చేయాలనీ కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, సంక్షేమ శాఖల అధికారులు రాజేశ్వర్ గౌడ్, అంబాజీ, శ్రీనివాస్, మోహన్ సింగ్, ఎంఈఓ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చోడ జాతీయ రహదారి ఇ రువైపులా ఫ్లైఓవర్ నిర్మాణా నికి పరిశీలిన



**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 8, (ప్రజా జ్యోతి)**ఇచ్చోడ మండల కేంద్రానికి ని ర్మల్ వైపు ఇటు ఆదిలాబాద్ వైపు వెళ్లే జాతీయ రహదారి ఎక్కువ రద్దీ ఉండడంతో రాక పోకలకు ఇబ్బంది ఉన్న దృ ష్ట్యా ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని సంకల్పించి నట్లు తె లుస్తోంది. ఈ మేరకు ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు గోడం నగేష్ తన పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో జాతీ య రహదారి పై పలుచోట్ల ఫ్లైఓవర్ బ్రిడ్జిల నిర్మాణం ఆవ శ్యకతను ఇటీవల కేంద్ర ప్రభు త్వం దృష్టికి తీసుకు వెళ్లినట్లు సమాచారం. ఈ మేరకు ఆది లాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ బుధవారం జాతీ యరహదారి, తెలంగాణ రీజిన ల్ అధికారి శివకు మార్ తో క లిసి కలిసి అదిలాబాద్ పార్ల మెంటు నియోజకవర్గం పరిధి లోని జాతీయ రహదారి ని పరిశీలించారు. అదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఉన్న జాతీయ రహ దారి పై ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు ఎక్క డెక్కడ అవసరం ఉన్నాయో పరిశీలించారు. ఫ్లై ఓవర్ బ్రిడ్జి లతో పాటు సర్వీస్ రోడ్ల సమ స్యలు, బస్ షెల్టర్లు, సెంట్రల్ లై టింగ్, తదితర విషయాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ని ర్మల్ సమీపంలోని కద్తాల్ నుం చి



వాంకిడి వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జి, నేరడిగొండ వద్ద సర్వీస్ రోడ్ల నిర్మాణం, ఇచ్చోడ బై పాస్ వద్ద ఇరువైపులా ఫ్లైఓవర్ బ్రిడ్జి ల నిర్మాణం అవసరం ఉందని గుర్తించారు. గాంధీనగర్ వద్ద సర్వీస్ రోడ్లు, గుడిహత్నూర్ బస్టాండ్ కు ఎదురుగా ఫ్లై ఓవ ర్ బ్రిడ్జి, వాగాపూర్, మావల వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జిల తోపాటు సర్వీస్ రోడ్ల నిర్మాణానం అవస రముందని గుర్తించారు. ఈ మే రకు నేషనల్ హైవే అథారిటీ అ ధికారులు ఎంపితో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఇచ్చోడ బైపాస్ వద్ద ఇరువైపు లా త్వరలో ఫ్లైఓవర్ బ్రిడ్జి ల ని ర్మాణానికి, సర్వీస్ రోడ్ల నిర్మా ణానికి పనులు చేపడతామని వారు తెలిపారు.

# అదిలాబాద్ పట్టణ అభివృద్ధికి కృషి

**- ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్**

**- ఎమ్మెల్యే పాయల్ శంకర్**







**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 8, (ప్రజా జ్యోతి)**
అదిలాబాద్ పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామని ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. రూ 11 కోట్ల వ్య యంతో పట్టణంలోని పలు కాలనీలో రోడ్ల నిర్మాణానికి సం బంధించిన పనులకు బుధవా రం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడా రు. ఎన్నో ఏళ్ల నుంచి కాలనీ వాసులు రోడ్డు గురించి అడు గుతున్నారని గెలిచిన తర్వాత సమస్యను పరిష్కరిస్తామని మాట ఇచ్చామని, ఇచ్చిన మాట మేరకు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నిధులు మంజూ రు చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకున్నామని వార న్నారు. వీటితో పాటు ఇతర కాలనీలో రోడ్ల నిర్మాణానికి రూ పాయలు 40 కోట్ల వ్యయంతో ప్రతిపాదనలు పంపించామని, అవి మంజూరు కాగానే పను లు ప్రారంభిస్తామని అన్నారు. గతంలో పార్టీ కౌన్సిలర్లను చూ సి పనులు చేసేవారని, కానీ ప్ర జల అవసరాలను తీర్చడమే లక్ష్యంగా పార్టీలకతీతంగా అవ సరమున్న ప్రతి కాలనీలో సౌక ర్యాలు కల్పిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బి జెపి నాయకులు లాలామున్నా, కృష్ణ యాదవ్, ఆకుల ప్రవీణ్, శ్రీనివాస్ యాదవ్, ముఖ్యరా శ్రీనివాస్, దయాకర్, ధోనిజ్యో తి, ము కుంద్ తదితరులు పా ల్గొన్నారు.

# ఖాందేవుడి జాతరను విజయవంతం చేద్దాం



**నార్నూర్ జనవరి 08(ప్రజా జ్యోతి )**
ఆదివాసుల సాంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూ నార్నూర్ మండల కేంద్రంలో కొలువైన ఆదివాసి తొడసం వంశస్థుల ఆరాధ్య దైవం శ్రీశ్రీ ఖాం దేవుడి జాతరను విజయవంతం చేద్దామని సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బానోత్ గజానంద్ నాయక్ అన్నారు. ప్రతి సంవత్సరంలాగా శాంతియుత వాతావరణాన్ని కల్పిద్దామని అన్నారు. జాతరలో క్రీడా పోటీలు చెపడతారని అన్నారు. మహారాష్ట్ర, ఛత్తీస్ గడ్ రాష్ట్రాల నుండి భక్తులు వస్తారని వారికీ లోటు పాట్లు కలగకుండా కమిటీ సభ్యులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో వక్ఫ్ బోర్డ్ మాజీ చైర్మన్ ఎండి అక్బాని ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారుతి, బిజెపి బీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు జ్ఞానోబా పుష్కర్, మాజీ జెడ్పిటిసి బిరుజులాల్,జేసీపీ మాజీ చైర్మన్ రాథోడ్, %జుఖుంఎ% ఇంచార్జ్ చైర్మన్ సురేష్ ఆడే, బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు రెడ్డి నాయక్, ఏఎంసి డైరెక్టర్ జాదవ్ కైలాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షేక్ దాదే అలీ,తొడసం నాగోరావు,తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు దాదా రావు, పిసా చైర్మన్ రాథోడ్ సికిందర్, విటిడిఏ చైర్మన్ దిగంబర్ ఆడే,మాజీ ఎంపీపీ మేస్రం రూప్ దేవ్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు రూప్ దేవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దేవరావు, మడవి మాన్కు, రాథోడ్ దత్తరం, కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు వసంత్ ఆడే, హరిచంద్ టీచర్, బిక్షపతి రాథోడ్, ఫిరోజ్ ఖాన్, సిహెచ్ ప్రకాష్, హసన్ ఖాన్, అలఫ్ ఖాన్, ఆర్కా గోవింద్, సుల్తాన్ ఖాన్, నజీర్, మహ్మద్ ఖురేషి, రాథోడ్ సుభాష్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు ప్రకాష్, షేక్ హుస్సేన్, షేక్ అహ్మద్, చంద్రశేఖర్, గుంజ చిన్నయ్య, రియాజుద్దీన్, శ్రావణ్, దయానంద్, శాంతరావు పవర్ మోహన్ కౌసర్ మాణిక్ రావు బిజెపి మండల అధ్యక్ష ుడు బందు వైస్ ఎంపీపీ మాజీ చంద్రశేఖర్ పాల్గొన్నారు..

# అబాకస్ మ్యాథ్స్ పోటీలో విద్యార్థుల ప్రతిభ





**బోథ్, జనవరి 8 (ప్రజా జ్యోతి)**
బోథ్ మండల కేంద్రంలోని నాగభూషణం పాఠశాల విద్యార్థులు మంగళవారం అబాకస్ వేదిక్ మ్యాథ్స్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రిన్సిపల్ కిషోర్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన వివరాలను తెలుపుతూ ఇటీవల నిర్మల్ జిల్లా కేంద్రంలోని విశ్వం హై స్కూల్ లో నిర్వహించిన జోనల్ స్థాయి అబాకస్ వేదిక్ మ్యాథ్స్ పోటీలో ఐదవ తరగతి విద్యార్థి నిమిష్ రెడ్డి, నాలుగవ తరగతి విద్యార్థిని లాడి హర్షిని ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ క్రమంలోనే ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు నిర్మల్ జిల్లా ఏఎస్పి ఉపేందర్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులను అందజేసినట్లు తెలియజేశారు. ముఖ్యంగా ఫిబ్రవరి 2న హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో విద్యార్థులు పాల్గొననున్నట్లు చెప్పారు. ముఖ్యంగా నాగభూషణం పాఠశాల విద్యార్థులు ఎంపిక అవడం పట్ల పాఠశాల సిబ్బంది హర్షాన్ని వ్యక్తం చేస్తూ అభినందించారు.

# లింగాపూర్ ప్రాథమిక పాఠశాల లో మాక్ పోలింగ్



**కడెం, డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి):**కడెం మండల పరిధిలోని లిం గాపూర్ ప్రాథమిక పాఠశాల లో నమూనా ఎన్నికలు (మాక్ పో లింగ్) నిర్వహించారు. ఎన్నిక ల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఈ మాక్ పో లింగ్ నిర్వహించారు. ఈ ఎన్నికల లో విద్యార్థులు శాన్వి, అర్పిత్, శివకుమార్ అభ్యర్థులు గా పోలింగ్ సిబ్బంది, ఎన్నికల విధులను విద్యార్థులే నిర్వహిం చారు. మండల విద్యాధికారి షేక్ హుస్సేన్ ఎన్నికలను సందర్శించి వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. వారితో పాటుగా పాఠశాల ప్ర ధానోపాధ్యాయుడు గట్లనర్స య్య, ఉపాధ్యా యులు మహేశ్వర్, అఖిల్, రాజమణి,కావ్య, ఉన్నత పాఠశా ల ఉపాధ్యాయులు, గ్రామ ప్రముఖులు, విద్యార్థుల తల్లిదం డ్రులు, అన్ని తరగతుల విద్యార్థులు ఈ మాక్ పోలింగ్ లో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. ఈ సందర్భం గా మండల విద్యాధికారి మాట్లాడుతూ ఈ నమూనా (మాక్ పోలింగ్)ఎన్నికల నిర్వహణ వలన విద్యార్థులలో పూర్తి అవగాహన కలుగుతుందని అ న్నారు. లింగాపూర్ పాఠశాల సిబ్బందిని ప్రత్యేకంగా అభినం దించారు. ఇట్టి ఎన్నికలలో శాన్వి ఐదవ తరగతి విజేతగా నిలిచారు.

## రైతుల ఖాతాలలో 147 కోట్ల 24 లక్షల రూపాయలు జమ

**- జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్**

**నస్పూర్, జనవరి 8 (ప్రజా జ్యోతి):**

ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో 317 వరి ధాన్యం కొనుగోలు ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి 147 కోట్ల 24 లక్షల రూపాయల నగదు సంబంధిత రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రతిపాదించిన 826 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇప్పటి వరకు 817 కొనుగోలు కేంద్రాల ద్వారా 97 వేల 220 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా ఇందులో 39 వేల 658 మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యం ఉందని, సంబంధిత 10 వేల 472 మంది రైతుల ఖాతాలలో 1477 కోట్ల 24 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 26 రైస్ మిల్లులకు సి.ఎం. ఆర్. అనుమతులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 296 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు లక్ష్యం పూర్తి చేసి మూసి వేయడం జరిగిందని తెలిపారు.

# ఆదిలాబాద్ జిల్లా టీ జి స్ ఆర్ టీ సి డిపో ప్రాంగణంలో రక్తదాన శిబిరం ఏర్పాటు





**మావల జనవరి 8 (ప్రజ్యాజ్యోతి )** ఆదిలాబాద్ జిల్లాలోని టి. జి. స్ ఆర్ టీ సి డిపో ప్రాంగణంలో జాతీయ రోడ్డు భద్రత మాతోస్సావాలు పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని ఆర్ టి సి రిజినల్ మేనేజర్ సొలొమాన్ సారథ్యంలో ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రారంభించారు అనంతరం ఆర్ టి సి డిపో మేనేజర్ కల్పనా జిల్లా కలెక్టర్ కు పుష్పగుచం ఇచ్చి స్వాగతించారు ఈ కార్యక్రమంలో ఆర్ టి సి సిబ్బంది మరియు పి హెచ్ బి బస్సు ఓనర్స్ డ్రైవర్స్ మెకానిక్ సిబ్బంది పాల్గొన్నారు జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతు ఆర్యోగంగా ఉండి 18 నుండి 60 సంవత్సరాలలోపు వయస్సు గలవారు ఎవరినైనా రక్తదానం చేయొచ్చు అని, కాని ఒకమనిషి తన జీవిత కాలంలో దాదాపు 168 సార్లు రక్తదానం చేయొచ్చని తెలిపారు ఒకసారి రక్తదానం చేసిన తరువాత మహిళలు అయితే ఆరు నెలలు పురుషులు అయితే 3 నెలల తరువాతే రెండోసారి రక్తదానం చేయొచ్చు అని అందుకు శరీర బరువు సగటున 45 కేజీలు ఉన్నవారు మాత్రమే రక్తదానం చేయాలనీ జిల్లా కలెక్టర్ పలు సూచనలు తెలిపారు అనంతరం రక్తదానం చేసిన వారికి పళ్ళను పళ్ళ రసాలను అందజేశారు ఈ కార్యక్రమంలో రిజినల్ మేనేజర్ సొలొమాన్ డిప్యూటీ రిజినల్ మేనేజర్ ప్రణీత్ డిపో మేనేజర్ కల్పనా ఎమ్ ఏఫ్ శ్రీకర్ పలువురు ఆర్ టి సి సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ టీజీస్ఆర్ టీ సి డిపో ప్రాంగణంలో రక్తదాన శి బిరం




**మావల జనవరి 8 (ప్రజ్యాజ్యో తి)** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని టిజిస్ ఆర్ టీ సి డిపో ప్రాంగ ణంలో జాతీయ రోడ్డు భద్రతా మాతోస్సావాలను పురస్కరిం చుకొని రక్తదా న శిబిరం ఏర్పా టు చేశారు. ఆర్ టిసిరిజినల్ మేనేజర్ సొలొమాన్ సారథ్యం లో ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. అనం తరం ఆర్ టిసి డిపో మేనేజర్ కల్పనా జిల్లా కలెక్టర్ కు పుష్ప గుచం ఇచ్చి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో ఆర్ టిసి సి బ్బంది పిహెచ్ బి బస్సు ఓన ర్స్, డ్రైవర్స్ మెకానిక్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లా డుతు ఆర్యోగంగా ఉండి 18 నుండి 60 సంవత్స రాలలోపు వయస్సు గలవారు ఎవరినైనా రక్తదానం చేయవచ్చు అని, కా ని ఒకమనిషి తన జీవిత కా లంలో దాదాపు 168 సార్లు రక్త దానం చేయవచ్చని తెలిపారు. ఒకసారి రక్తదానం చేసిన తరు వాత మహిళలు అయితే ఆరు నెలలు పురుషులు అయితే 3 నెలల తరువాతే రెండోసారి రక్త దానం చేయవచ్చు అని, అం దుకు శరీర బరువు సగటున 45 కేజీలు ఉన్నవారు మాత్ర మే రక్తదానం చేయాలనీ జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశా రు. అనంతరం రక్తదానం చేసి న వారికి పండ్లు, పండ్ల రసాల ను అందజేశారు. ఈ కార్యక్ర మంలో రిజినల్ మేనేజర్ సొ లొమాన్, డిప్యూటీ రిజినల్ మే నేజర్ ప్రణీత్, డిపో మేనేజర్ కల్పనా, ఎమ్ ఏఫ్ శ్రీకర్, పలు వురు ఆర్ టి సి సిబ్బంది పాల్గొ న్నారు.

# విజయవంతంగా ముగిసిన నిర్మల్ ఉత్సవాలు

## నాల్గవ రోజు అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు.






ఉత్సవాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

**నిర్మల్ అర్బన్ జనవరి 08 ( ప్రజాజ్యోతి )** నిర్మల్ జిల్లా చరిత్రను, సాంస్కృతిక వారసత్వాన్ని తెలియజెప్పేందుకు నాలుగు రోజులపాటు నిర్వహించిన నిర్మల్ ఉత్సవాల కార్యక్రమం నేటితో ముగిసింది. నాలుగు రోజుల పాటు ఈ కార్యక్రమానికి వేలాదిగా ప్రజలు హాజరయ్యి ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన స్టాళ్లను, సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. నాల్గవ రోజు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులు, ప్రజాప్రతినిధుల, జిల్లా ప్రజల సమన్వయ కృషితోనే నిర్మల్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుక ఌన్నామని తెలిపారు. నిర్మల్ జిల్లా చరిత్రను, సాంస్కృతిక వారసత్వాన్ని నేటి తరానికి తెలియజెప్పడానికి నిర్మల్ ఉత్సవాలను నిర్వహించుకోవడం జరిగిందన్నారు. నిర్మల్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించుటకు కృషి చేసిన జిల్లా అధికారులకు, పలుసువురు స్టాళ్ల నిర్వాహకులకు, సాంస్కృతిక కార్యక్రమాలలో పలు పంచుకున్న ప్రతీ ఒక్కరికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజే శారు. భవిష్యత్తులో ఇటువంటి మరిన్ని విన్నూత్న కార్యక్రమాల నిర్వహణకు సహకారం అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, ఆర్డీఓ రత్నకళ్యాణి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం




**- ఈ నెల 23 లోగా స్థల సేకరణ జరగాలి**
**- స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 (వెయ్యి) మెగా వాట్ల ఉత్పత్తి**
**- త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం**
**- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 8, (ప్రజా జ్యోతి)**
మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని, మహిళ సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ల ఏ ర్పాటుకు నిర్ణయించినట్లు ఉపముఖ్యమంత్రి బట్టి విక్ర మార్క తెలిపారు. ఈ నెల 23 లోగా స్థలసేకరణ జరగాలని స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసి1000 మెగావాట్ల ఉత్పత్తి లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని త్వరలో టెం డర్లు ఖరారు చేయనున్నట్లు తె లంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.స్వయం సహా యక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు ప్రగ తిపై జిల్లా కలెక్టర్ల తో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బుధవా రం వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హించారు.రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం విధానపర మైన నిర్ణయం తీసుకుందని, డిప్యూటీ సీఎం భట్టి విక్రమా ర్క మల్లు అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సో లార్ పవర్ ప్లాంట్ లు ఏర్పా టు చేసి 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటికే ఇం ధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ ల ఒప్పందం కుదిరిందని, ఈ నేపథ్యంలో జిల్లాల వారీగా ప్రగతిని బుధవారం ఉదయం ప్రజాభవన్ లో మంత్రులు సీత క్క, కొండ సురేఖల తో కలిసి డిప్యూటీ సీఎం వీడియో కాన్ఫ రెన్స్ నిర్వహించారు. మహిళ లు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశా లు ఏర్పడతాయని, అందుకు గాను కొత్త విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణ అభివృద్ధి శా ఖల మధ్య గత సంవత్సరం న వంబర్ 19 న కుదిరిన ఒప్పం దాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయో గించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఐదు సంవత్స రాల కాలంలో కోటి మంది మ హిళలను కోటీశ్వరులు గా తీ ర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభు త్వం నిర్ణయించిందన్నారు.ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అం దుబాటులోకి తెస్తున్నామని, పెద్ద మొత్తంలో డబ్బు మహి ళా సంఘాల చేతులకి వస్తున్న క్రమంలో వారు వివిధ వ్యాపా రాలు చేసుకునేలా అధికారు లు ప్రణాళికలు సిద్ధం చేసి వ సతులు కల్పించాలని ఆదేశిం చారు.మహిళా సంఘాలు సో లార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు కు వారికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాల ని కలెక్టర్లను ఆదేశించారు. మ హిళా సంఘాలు ప్లాంట్ల ఏర్పా ట్లు లో ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమ న్వయం చేయాలని, సూచిం చారు.

మహిళా సంఘాల భూ ముల్లో ప్లాంట్ ల ఏర్పాటుకు విద్యుత్ శాఖ రెడ్కో ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని డి ప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో సంఘాలను గుర్తిం చి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సా యం వంటి పనులను గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా కలెక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక మెగావాటు ఉత్పత్తికి నాలుగు ఎకరాలు అ వసరం ఉంటుంది. ు. అటవీ హక్కుల ద్వారా లభించిన భూముల్లో అవకాడో వంటి పంటలు సాగు చేస్తే అటవీ సంపద పెరగడం తో పాటు గిరిజనులు ఆర్థికం గా బలోపేతం అవుతారని తె తెలిపారు. రాష్ట్రంలో 6.67 ల క్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా ఆ భూముల్లో లాభసాటి పంటల సాగు జరగడంలేదని డిప్యూటీ సీఎ%ా

## శ్రీ లక్ష్మీ గణపతి శివ మార్కండేయ దుర్గాదేవి ఆలయానికి భారీగా విరాళాలు





**నస్పూర్, జనవరి 8 (ప్రజాజ్యోతి):**

మంచిర్యాల జిల్లా నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సిరికే ఆవరణంలో ఉన్న శ్రీ లక్ష్మీ గణపతి శివ మార్కండేయ దుర్గామాత ఆలయానికి ముందు నిర్మిస్తున్న ఆలయం మండప నిర్మాణానికి జక్కుల సర్వేశం కీర్తిశేషులు నిర్మల జ్ఞాపకార్థం 10116/- రూపాయలు, ముక్త లత - మహేష్ దంపతులు 10116/- రూపాయలు, కొండా ప్రవీణ్ 10016/- ఆలయ కమిటీ సమక్షంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సిరిపురం రామన్న, ప్రధాన కార్యదర్శి కొండ శ్రీనివాస్, ట్రెజరర్ కుందారపు రమేష్, ఉపాధ్యక్షులు కట్కూరి రవీందర్, కుందారపు రాములు, కార్యవర్గ సభ్యులు కుడికాల రమేష్, ముఖ్య సలహాదారు గుండు యాదగిరి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ .... శ్రీ లక్ష్మీ గణపతి శివ మార్కండేయ దుర్గామాత ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు విరాళాలు ఇచ్చి ఆలయ అభివృద్ధికి తోడుపడవలసిందిగా పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఈఓ!!



**జన్నారం జనవరి 8 (ప్రజా జ్యోతి న్యూస్ )**

జన్నారం :విద్యార్థులకు మంచిగా విధ్యా బోధన చేయాలని మంచిర్యాల జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య సూచించారు. బుధవారం మధ్యాహ్నం జన్నారం మండలంలోని ఇంధనపల్లి, కొత్తపేట, ప్రభుత్వ పాఠశాల తో పాటుగా కిస్టాపూర్ కస్తూరిబా పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు రికార్డులను పరిశీలినుంచి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే టెన్త్ పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించే విధంగా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల విద్యాశాఖ అధికారి %చీ%.విజయ్ కుమార్, పలు పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ గురుకులాల్లో ప్రవేశా ల కోసం దరఖాస్తులు చేసుకో వాలి

### - జిల్లా కలెక్టర్ రాజర్షి షా






**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 8, (ప్రజా జ్యోతి)** విద్యార్థుల బంగారు భవిష్య త్తుకు బాటలు వేస్తున్న ప్రభు త్వ గురుకులాల్లో ప్రవేశాల కో సం విద్యార్థినీ, విద్యార్థులు ఆ న్లైన్ లో దరఖాస్తులు చేసుకో వాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా బుధవారం తెలిపారు. 20 25- 26 విద్యా సంవత్సరంలో వివి ధ గురుకులాల్లో ఆంగ్ల మాధ్య మంలో ప్రవేశాల కోసం ప్రభు త్వం ఈ ఏడాది ఫిబ్రవరి 23 న కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వ హించనుందని , గురుకులాల్లో విద్యనభ్యసించాలని అనుకు నేవారు బాలబాలికలు https://tgcet.cgg.gov.in ద్వారా ఆన్లైన్ లో ఫిబ్రవరి 01వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని , దరఖాస్తు చే సుకునేందుకు కులధ్రువీ కరణ, పత్రం నెంబరు, ఆదాయ ధ్రువీ కరణ పత్రం నెంబరు, ఆధార్ కార్డు నెంబరు, బర్త్ సర్టిఫికెట్, ఫోటో అవసరమని తెలిపారు. పై ధ్రువీకరణ పత్రాల సత్వర జారీ కోసం కలెక్టరేట్లో సహాయ కేంద్రం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని అన్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాలకు, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 నుండి 9 వ తరగతి వరకు ఖాళీ సీట్లలో ప్రవేశాల కోసం, గౌలిదొడ్డి లోని సాంఘిక సంక్షేమ గురుకులంలో 9వ తరగతిలో ప్రవేశాల కోసం, ఖమ్మం లోని గిరిజన సంక్షేమ గురుకులం, పరిగిలో ఎస్.ఓ.ఈలలో 8 వ తరగతిలో ప్రవేశాలకై, అలుగునూరు లోని సి.ఓ.ఈలో 9 వ తరగతిలో అడ్మిషన్ల కోసం, రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజ్ గిరి ఫైన్ ఆర్ట్స్ స్కూల్ లో 6 వ తరగతిలో ప్రవేశాల కోసం ఆసక్తి గల విద్యార్థులు ఆన్లైన్ ద్వారా గడువులోపు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య 15 వ వార్డ్ లో పలు కాలనీలలో పాదయాత్ర






**బెల్లంపల్లి, జనవరి 07(ప్రజాజ్యోతి)** బెల్లంపల్లి పట్టణంలో 15 వ వార్డ్ లో సింగరేణి వారు అకారణంగా కరెంటు కట్ చేశారన్న విషయం తెలుసుకొని టేకులబస్తీ లో పలు కాలనీలలో వారి ఇండ్లకు వెళ్లి సమస్యలని అడిగి తెలుసుకున్న బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ స్థానికంగా ఉండి ప్రజల సమస్యలు తెలుసుకొని వారి సమస్యలను తక్షణమే తీర్చాలని అకారణంగా కరెంటును తీసివేసిన సింగరేణి అధికారులతో మాట్లాడి ప్రజలకు తక్షణమే కరెంట్ సదుపాయాన్ని కల్పించాలని లేనిపక్షంలో ధర్నాలు చేసి ప్రజలకు న్యాయం చేకూరుస్తామని,ప్రజలకు ఎల్లవేళలా మేము అండగా ఉంటామని అన్నారు.

వారితోపాటు,బెల్లంపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్ ,పట్టణ ప్రెసిడెంట్ నూనేటి సత్యనారాయణ , 15వ వార్డు రామగిరి లావణ్య మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ అలిభాయ్ పట్టణ యూత్ అధ్యక్షుడు సబ్బని అరుణ్ , జైట్లీ మైనార్టీ టౌన్ జనరల్ సెక్రెటరీ కలీం ,జాగృతి టౌన్ నాయకులు మౌనిక్ , 15వ వార్డు ప్రెసిడెంట్ శేఖర్, టౌన్ నాయకులు సుందర్రావు, ఆవుల కొమురయ్య,సత్యనారాయణ తాళ్లపల్లి మల్లయ్య,క్యాప్ సురేష్,,చరణ్,గేట్ శీను,సతీష్ మహేష్,సురేష్,మనీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కరాటే పోటీలో విద్యా భారతి విద్యార్థుల ప్రతిభ




**బెల్లంపల్లి, జనవరి 07(ప్రజాజ్యోతి)** ఈనెల 5వ తారీఖున సోమగూడెంలో జరిగిన 5వ రాష్ట్రస్థాయి ఓపెన్ టు ఆల్ స్టైల్ కరాటే కుంగ్ ఫు ఛాంపియన్షిప్ పోటీల్లో విద్యా భారతి విద్యార్థులైన శివ చరణ్ చారి స్పారింగ్ విభాగంలో సిల్వర్ మెడల్, సాయి వదన్ కటాస్ విభాగంలో బ్రాంజ్ మెడల్, ద్వారకవర్మ స్పారింగ్ విభాగంలో బ్రాంజ్ మెడల్, రణదీప్ సింగ్ స్పారింగ్ విభాగంలో బ్రాంజ్ మెడల్, మోక్షిత్ స్పారింగ్ విభాగంలో సిల్వర్ మెడల్, నందిత స్పారింగ్ విభాగంలో సిల్వర్ మెడల్ మరియు హైందవి స్పారింగ్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించారని టైక్వాండో సెక్రెటరీ, కరాటే మాస్టర్ బోగే రాజేష్ గారు తెలిపారు. వీరిని టైక్వాండో ప్రెసిడెంట్ సిద్ధమల్ల కూడా చిరంజీవి, పాఠశాల డైరెక్టర్ శ్రీ సురభి శరత్ కుమార్ , ప్రిన్సిపాల్ సరోజిని , పిటిలు మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# జనహిత అన్నపూర్ణ 307 వ సారి అన్నదాన కార్యక్రమం

## షేక్ రియాజ్ అలీ జ్ఞాపకార్థం అన్నదానం





**బెల్లంపల్లి, జనవరి 07(ప్రజాజ్యోతి)** జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 307 వ సారి బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలి తో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13 వ తేదీ 2021 న ప్రారంబించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని 307 వ సారి దాత షేక్ రియాజ్ అలీ జ్ఞాపకార్థం సంగీత్ మొబైల్ షో రూమ్, బెల్లంపల్లి సహచర సిబ్బంది యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమం లో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంగీత్ మొబైల్స్ సలీమ్ మరియు సంగీత్ మొబైల్స్ సిబ్బంది మరియు జనహిత సేవా సమితి కోశాధికారి కొడిపెల్లి గిరిప్రసాద్, సభ్యులు నిచ్చకోల గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లక్ష్మీ దేవార ఊరేగింపు...



**బెజ్జూర్ జనవరి 8 (ప్రజాజ్యోతి)** మండల కేంద్రంలో బుధవారం నాడు ఆదివాసి కొలవార్ సంఘం ఆధ్వర్యంలో భీమ దేవార జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం బోనాలతో లక్ష్మీ దేవార ఊరేగింపుగా వెళ్లి శ్రీ రంగనాయక స్వామి. శివాలయం. శ్రీ ఆంజనేయం .విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం. దర్శించుకుని భాజా భజంతులతో ఘనంగా కొనసాగింది. సాంస్కృత పాటల నృత్యాలతో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు నాయకులు మహిళలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులుఅర్షద్ హుస్సేన్...

**బెజ్జూర్ జనవరి 8 (ప్రజా జ్యోతి)** మండలా కేంద్రంలోని నికాడినగేష్ కూతురు అనారోగ్యంతో చనిపోవడంతో బుధవారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు ప్రగాఢ సానుభూతి తెలిపారు అధైర్య పడొద్దు కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు షణ్ముఖ చారి. జంగిటి మల్లేష్.తదితరులున్నారు.



# చైనా మాంజా దారంతో హాని!



**జన్నారం జనవరి 8( ప్రజా జ్యోతి న్యూస్ )**
జన్నారం :చైనా మాంజాతో పర్యావరణానికి హాని జరుగుతుందని జన్నారం అటవీశాఖ అధికారులు అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా జన్నారం పట్టణంలో చైనా మాంజాను విక్రయించకుండా వారు బుధవారం ఉదయం పట్టణంలోని పలు దుకాణాలను తనిఖీ చేశారు. చైనా మాంజాతో పక్షులకు, పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని స్పష్టం చేశారు. చైనా మాంజాను ఎవరూ కూడా విక్రయించ వద్దని సూచించారు. కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జ్ఞాపకార్థంగా అందజేసిన చిత్రపటం తాండూర్ ఐబీ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు



**బెల్లంపల్లి, జనవరి 07(ప్రజాజ్యోతి)** ఖాజా గరీబ్ నావాజ్ ఉర్సు సందర్భంగా ఖాన్ కాయే సుఫియా దర్బార్ గురువు కు చిత్రపటం జ్ఞాపకార్థంగా అందజేసిన తాండూర్ ఐ బి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రంగ సాగర్ మాట్లాడుతు ఖాజా గరీబ్ నావాజ్ ఉర్సు సందర్భంగా కుల మత బేధాలు లేకుండా ప్రతి ఒక్కరికి పిలుపు నీచ్చి అన్నదాన కార్యక్రమం చేపట్టినందుకు అభినందించారు ఇంకా ఇటువంటి కార్యక్రమలు మీరు జరిపించాలని మరియు మా సహకారాలు ఎల్లా వెళ్లలో మీ తోడు గా ఉంటామని తెలియజేసారు మరియు జనరల్ సెక్రటరీ ఫెరోజ్ మాట్లాడుతూ ముందుగా గురువు కు అభినందించారు ఇంకా ఇటువంటి కార్యక్రమలు జరిపించాలని కోరారు మరియు కోశాధికారి బోరేం శివ శంకర్ మాట్లాడుతూ అధ్యక్షులు మాట్లాడినట్లు మేము ఇటువంటి కార్యక్రమం లో సహకరిస్తాం అని అన్నారు ఈ కార్యక్రమం లో భక్తులు మరియు తాండూర్, ఐబీ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.

# వార్డు గ్రహీత గుర్లె శ్రీనివాస్ ను సన్మానించిన ఆర్ఎస్పి కౌటాల :



**జనవరి 08(ప్రజా జ్యోతి )**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం డబ్బా బారెగూడ గ్రామంలో జ్యోతిబా పూలే జాతీయ అవార్డు గ్రహీత గుర్లె శ్రీనివాస్ ను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ శాలువాతో ఘనంగా సన్మానించారు. చింతలమానేపల్లి మండలం డబ్బా బారెగూడ గ్రామానికి చెందిన గుర్లె శ్రీనివాస్ శ్రీ శివరామసాయి యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో చేసిన సేవా కార్యక్రమాలకు గుర్తింపు పొంది, 2025 సంవత్సరానికి గానుఈ నెల5న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన బహుజన సాహిత్య అకాడమీ 7వ తెలంగాణ రాష్ట్ర కాన్ఫరెన్స్ లో జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ మరియు మేజిస్ట్రేట్ జస్టిస్ ఈశ్వరయ్యలు గుర్లె శ్రీనివాస్ కు మహాత్మా జ్యోతిబా పూలే జాతీయ అవార్డును అందించారు. ఈ సందర్భంగా మాజీ ఐపీఎస్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు డా ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ గుర్లే శ్రీనివాస్ ఇంటికి వచ్చి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారుసకల సమాజం కోసం తనకు తోచిన సహాయాన్ని సొసైటి ద్వారా అందిస్తూనాడు అని రాబోయే రోజుల్లో గొప్ప సొసైటిగా మారాలని విద్య వైద్య రంగాల్లో ఉపాధి రంగాల్లో పేద విద్యార్థుల అందరికి గొప్పగా సేవలు అందించాలని యూత్ అధ్యక్షుడు శ్రీనివాస్ ను ఈ సందర్భంగా ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మాలి సంఘం మండల అధ్యక్షుడు నీకోడే బాపురావు యూత్ సభ్యులు సాయి కిరణ్ విలాస్ గణపతి మాలి సంఘం నాయకులు బిఆర్ఎస్ నాయకులు రాజ్ కుమార్ రాంప్రసాద్ గ్రామస్థులు లింగయ్య సర్పు వసంత యువకులు తదితరులు పాల్గొన్నారు

# సాదాసీదాగా కౌన్సిల్ సాధారణ సమావేశం

**రామకృష్ణాపూర్, జనవరి 8(ప్రజాజ్యోతి):** క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో బుధవారం చైర్పర్సన్ అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశంలో ఏడు అంశాలతో కూడిన ఏజెండాను ఎస్.డి సాదిక్ అలీ కౌన్సిల్ సభ్యులకు చదివి వినిపించారు. ఏడు అంశాలను కౌన్సిల్ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళ, మున్సిపల్ కమిషనర్ జి రాజు, వైస్ చైర్ పర్సన్ అర్రం విద్యాసాగర్ రెడ్డి, కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, మేనేజర్ డి స్వామి, డి.ఈ బి సుమతి, రెవెన్యూ అధికారి కే సతీష్, ఎంఏఈ అచ్యుత్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల కు అందించే మెనూ లో శ్రద్ధ వహించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల ప్రతినిధి.. జనవరి 8 : ప్రజాజ్యోతి.** విద్యార్థులకు అందించే మెనూలో అధికారులు శ్రద్ధ వహించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం మంచిర్యాల పట్టణంలోని చున్నంబట్టివాడలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలుర వసతి గృహంలో నూతన సంవత్సరం సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు అందించిన 144 బ్లాంకెట్లను జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి పురుషోత్తం నాయక్ తో కలిసి విద్యార్థులకు అందజేశారు. గృహంలో విద్యార్థులకు వంటలు చేసే గదికి వెళ్లి ప్రత్యేకంగా పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన కూరగాయలతో వంటలు చేసి విద్యార్థులకు వడ్డించాలన్నారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం అనేక చర్యలు చేపడుతుందని, ఇందులో భాగంగా ఇటీవల డైట్ చార్జీలను 40 శాతం, కాస్మొటిక్ చార్జీలను 200 శాతం పెంచడం జరిగిందన్నారు, కొత్త మెనును అమలు చేస్తూ పౌష్టికాహారం అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు సమన్వయంతో అవసరం ఉన్న వారు వినియోగించుకునేలా కలిసి ఉండాలని, విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలని, తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని తెలిపారు. విద్యార్థులు చదువులో ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ఏకాగ్రతతో చదివి సాధించేందుకు పట్టుదలతో కృషి చేయాలన్నారు, ఉత్తమ ఫలితాలు సాధించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు మెను ప్రకారం పౌష్టికాహారంతో పాటు త్రాగునీరు ఇతర సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, చదువుతో పాటు క్రీడలలో రాణించి ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే వసతి గృహ సంక్షేమాధికారికి, ఉపాధ్యాయులకు సమాచారం అందించాలని తెలిపారు.

# వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలి



**నస్పూర్, జనవరి 8 (ప్రజాజ్యోతి):** వాహనదార్లు లు రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రహదారి భద్రతా మాసోత్సవాలు - 2025లో భాగంగా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే కళాజాత ద్వారా ఈ నెల 31వ తేదీ వరకు ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుంది. బుధవారం జిల్లాలోని హాజీపూర్ మండలం హాజీపూర్, గుడిపేట గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజలు రోడ్డు ప్రమాదాల నియంత్రణలో తమ వంతు పాత్ర పోషించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లు, ఇతర వాహనాల చోదకులు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, కూడళ్ళ వద్ద సిగ్నల్స్‌ను తప్పనిసరిగా అనుసరించాలని, నియంత్రిత వేగంతో వాహనాన్ని నడపాలని కళాకారులు తమ ఆట-పాట ద్వారా వివరించారు. వాహనం నడిపే సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదని, మద్యం సేవించి వాహనం నడుపకూడదని, వాహనానికి సంబంధించిన ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, పొల్యూషన్, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలియజేశారు. ప్రభుత్వం రోడ్డు ప్రమాదాల నివారణకు అనేక చర్యలు తీసుకుంటు oదని, వేగ నిరోధకాలతో పాటు వాహనదారులు అర్థమయ్యే విధంగా ప్రమాద ప్రాంతాలు, మూలమలుపు ఇతర అన్ని ప్రాంతాలలో సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తుందని, వాహనదారులు ఈ సూచికలను అనుసరించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని కళాజాత నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు కొప్పర్తి రవీందర్, బీర్పూర్ శ్రీనివాస్, ముల్కల్ల మురళి, చేగొండ నిరోష, వడ్మపురం రవికుమార్, వెల్లూరు పోశం, రాంటెంకి తిరుపతి, వావిలాల నాగలక్ష్మి పాల్గొన్నారు.

# మహిళల సంక్షేమం, ఆర్థిక సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

## రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క




**మంచిర్యాల ప్రతినిధి.. జనావరి 8... ప్రజాజ్యోతి.**
మహిళల సంక్షేమం, ఆర్థిక సాధికారతే ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం హైదరాబాద్లోని ప్రజాభవన్ నుండి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళ-శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), రాష్ట్ర ఇంధనశాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి లోకేష్, సెర్ప్ సి.ఈ.ఓ. దివ్య దేవరాజన్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ మహిళల సంక్షేమం, సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళల ఆర్థికాభివృద్ధి కొరకు వివిధ వ్యాపార అంశాలలో మహిళలను ప్రోత్సహిస్తూ రుణ సదుపాయం కల్పించి రాయితీ అవకాశం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య కుదిరిన ఒప్పందం నేపథ్యంలో స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేసి 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు భవిష్యత్తు కార్యచరణకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నూతన విద్యుత్తు పాలసీ, ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం కుదిరిన ఒప్పందాన్ని జిల్లాల వారీగా అభివృద్ధి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. 5 సంవత్సరాల కాలంలో 1 కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చాలని ఉద్దేశంతో ప్రభుత్వం ముందడుగు వేస్తుందని, ఈ క్రమంలో మహిళలకు వడ్డీ లేని రుణాలను పెద్ద ఎత్తున అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. మహిళా సంఘాలు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి అవసరమైన వసతులు కల్పించాలని తెలిపారు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు వారికి అందుబాటులో ఉన్న భూమిని గుర్తించి, అందులో ఉన్న ఇరిగేషన్, ఆర్.ఓ.ఎఫ్.ఆర్., రెవెన్యూ భూములను అధికారులు గుర్తించాలని, ప్లాంట్ ఏర్పాటులో రుణ సదుపాయం కోసం బ్యాంక్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. మహిళా సంఘాల భూములలో ప్లాంట్ల ఏర్పాటుకు విద్యుత్ శాఖ రెడ్ కో ద్వారా టెండర్లు ఆహ్వానించడం జరిగిందన్నారు. త్వరలో టెండర్లు ఓపెన్ చేసి ఖరారు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో మహిళా సంఘాల గుర్తింపు, భూముల సేకరణ, బ్యాంకుల నుండి ఆర్థిక చేయూత వంటి అంశాలపై సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని, 1 మెగా వాట్ ఉత్పత్తికి 3.5 ఎకరాల నుండి 4 ఎకరాల భూమి అవసరం ఉంటుందని, ప్రతి జిల్లాలో 100 ఎకరాల నుండి 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 3 వేల 500 ఎకరాల నుండి 4 వేల ఎకరాలు సేకరించవలసి ఉంటుందని తెలిపారు. దేవాదాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని, కేంద్ర అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు భూమి అభివృద్ధి చేసుకునే అవకాశం ఏర్పడిందని తెలిపారు. సోలార్ విద్యుత్ అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాలలోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పంట సాగు చేసుకుని అవకాశం లభిస్తుందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు 4 నుండి 5 ఎకరాల భూమి అవసరం ఉంటుందని, చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుకు అధికారులు భూములు సేకరించాలని తెలిపారు. రాష్ట్రంలో 6,67 లక్షల ఎకరాల ఆర్.ఓ.ఎఫ్.ఆర్. పట్టా భూములను ఇప్పటి వరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయడం జరిగిందని, ఉ పాధి హామీ, గిరిజన శాఖలు, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నింటిని సమన్వయం చేసుకొని సంబంధిత రైతులకు ఆర్థికంగా ప్రయోజనం కలిగించే పంటల సాగును ప్రోత్సహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి కుసుమ్ పథకంలో భాగంగా రైతులు 2 మెగావాట్ల వరకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసుకుని అవకాశం ఏర్పడిందని, ఈ దిశగా రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. టి.జి. రెడ్ కో పోర్టల్ ద్వారా రైతులు సోలార్ పవర్ ఉత్పత్తికి దరఖాస్తు చేసుకోవచ్చని, తద్వారా తక్కువ ధరకు విద్యుత్ అందుబాటులోకి రావడమే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ అన్నారు.సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు కొరకు జిల్లాలో 10 ఎకరాల భూమిని గుర్తించడం జరిగిందని, మిగతా భూమిని త్వరలోనే గుర్తించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో స్వయం సహాయక సంఘాలు, రైతుల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి శివ్అశిష్ సింగ్, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. 12

# ఘనంగా ప్రపంచ బౌద్ధ ధమ్మ ధ్వజ్ దివస్

## 145 వ దమ్మ ధ్వజ్ దివస్ జేత్వాన్ బుద్ధ విహార్ వాంకిడి

**వాంకిడి, జనవరి 08 ( ప్రజా జ్యోతి )**
కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని బుధవారం రోజున జేత్వాన్ బుద్ద విహార్లో 145వ ధమ్మ ధ్వజ్ దివనాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ద మహా సభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ మాట్లాడుతూ 08 జనవరి 1880 లో శ్రీలంక లో నిర్వహించిన ధర్మ సభలో ఆర్ డి సిన్హా గారు ధమ్మ ద్వజాన్ని తయారు చేశారని పేర్కొన్నారు.1885 లో వైశాఖ పౌర్ణమి రోజున కొలంభో సమితి ఈ ధమ్మా ధ్వజాని ప్రపంచ వ్యాప్తంగా ఎగురవేశారనీ తెలిపారు. ఆ నాటి కార్యక్రమంలో పాల్గొన్నా బౌద్ధ ధమ్మా ధ్వజ్ జనకుడు. అమెరికా బుద్ధిస్ట్ సేవా నివృత్తి, కర్నాల్ హేనరి స్టీల్ ఓల్ కోట్ అమెరికా బుద్ధిస్ట్ సేవా సమితి ఆధ్వర్యంలో 1885 లో జనవరి 08 న ప్రపంచ బౌద్ధ ధమ్మా ధ్వజ్ దివస్ గా ప్రకటించారనీ తెలిపారు.
ఈ ధమ్మా ధ్వజంలో 5 రంగులున్నాయి వీటిని పంచ శీలలు అంటారని పేర్గొన్నారు.
ఈ కార్యక్రమంలో మండల భారతీయ బౌద్ద మహా సభ అధ్యక్షులు జయరాం ఉప్రే, బౌద్ద ఉపాసక్ పాండు జాడే,బుద్ధ భూమి వ్యవస్థాపక అధ్యక్షులు గేడామ్ శిరీషన్, బౌద్ధ సమాజ్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, బౌద్ద ,అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఉపాధ్యక్షులు దుర్గం హంసరాజ్, రోషన్ ఉప్రే ,దుర్గం శ్యామ్ రావు, దుర్గం సందీప్,దుర్గం డిలాజి,దుర్గం మనోజ్,ఉప్రే బాల్వంత్,ఉప్రే రాజేశ్వర్,ఉప్రే ధర్మ, మహుల్కర్ అరుణ్,రమేష్ జాడే,పగిడే బాబురావు, శివాజీ,తిరుపతి, ప్రదీప్,మహేష్, తుకుడు, ప్రశాంత్,నారాయణ్,సురేష్,లాహోను,తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



**రామకృష్ణాపూర్, జనవరి 8(ప్రజాజ్యోతి):** సైబర్ నేరాలపై విద్యార్థిని విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని రామకృష్ణాపూర్ పట్టణ ఎస్సై జి రాజశేఖర్ సూచించారు. బుధవారం రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ హాస్టల్ నందు సైబర్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ జి రాజశేఖర్ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నేరాలలో ఆన్లైన్ సైబర్ ఫ్రాడ్ ఒకటని, సైబర్ నేరగాళ్లు పాల్పడుతున్న నేరాలు వాటి వలన బ్యాంక్ ఖాతాల నుండి ప్రజలు ఏ విధంగా డబ్బులు కోల్పోతున్నారో అవగాహన కల్పించారు. అంతేకాకుండా ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని, బహుమతులు గెల్చుకున్నారని, లోను వచ్చిందని, ఫోన్‌లలో ఓటీపీ చెప్పాలని, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు స్పందించకూడదన్నారు. వర్క్ ఫ్రం హోం ద్వారా లక్షల్లో డబ్బులు సంపాదించుకోవచ్చు అని అన్నోన్ లింక్స్ పంపించి సైబర్ నేరగాళ్లు వేధిస్తారని, ఆలా సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 ట్రోల్‌ఫ్రీ నంబర్‌కు డయల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ అంకన్న, సైబర్ వారియర్ కానిస్టేబుల్ ఓంకార్, సతీష్, అఖిల్, స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు.

# సింగరేణికి స్పెషల్ క్యాంపెన్ 4. పురస్కారం




**రామకృష్ణాపూర్, జనవరి 8(ప్రజాజ్యోతి):** పరిసరాల పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ ఎక్కువ సంఖ్యలో ప్రదేశాలను పరిశుభ్రం చేసినందుకు సింగరేణి కాలరీస్ కు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్పెషల్ క్యాంపెన్ 4.%ా% లో ఎక్కువ ప్రాంతాలను పరిశుభ్ర పరిచిన (మ్యాగ్జిమమ్ నెంబర్ ఆఫ్ సైట్స్ క్లీన్డ్ ) విభాగంలో అవార్డు వరించింది. ఢిల్లీలో బొగ్గు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చింతన్ శివిర్ లో భాగంగా మంగళవారం రాత్రి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చేతుల మీదుగా సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ ఈ అవార్డును స్వీకరించారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని కోలిండియా, అనుబంధ సంస్థలు, నైవేలీ లిగ్నైట్ సంస్థల్లో గత ఏడాది అక్టోబరు 2వ తేదీ నుంచి అక్టోబరు 31వ తేదీ వరకు స్పెషల్ క్యాంపెన్ 4.0 పేరిట స్వచ్ఛతా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఇందులో సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాల్లో 157 చోట్ల పరిసరాలను పరిశు భ్రం చేయడాన్ని స్వీయ లక్ష్యంగా నిర్దేశించుకోవడం జరిగింది. అయితే 216 ప్రదేశాల్లో పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టడం విశేషం. ఈ నేపథ్యంలో ఎక్కువ సంఖ్యలో ప్రదేశాలను శుభ్ర పరచిన విభాగంలో ఈ పురస్కారం లభించింది. సింగరేణి చేపట్టిన పరిశుభ్రత కార్యక్రమానికి గుర్తింపు లభించడంపై సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ దేశ ఇంధన అవసరాలకు బొగ్గు ఎంత అవసరమో ఆరోగ్య భారతావనికి పరిశుభ్రత అంతే అవసరమన్నారు. సింగరేణి పరిశుభ్రతకు పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బొగ్గు శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్, బొగ్గు శాఖ అదనపు కార్యదర్శులు రూపేందర్ బ్రార్, విస్మితా తేజ్, సింగరేణి జీఎం బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా మూత్రశాలల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**



**కాగజ్ నగర్, టౌన్ జనవరి 8 ( ప్రజా జ్యోతి):** ప్రజా మూత్రశాలల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లాలోని కాగజ్ నగర్ మున్సిపాలిటీలోని రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద ఎన్. ఎస్. క్లీన్ అండ్ గ్రీన్ సేవా సంతన్ స్వచ్ఛంద సంస్థ చేపడుతున్న పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణ పనులను కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీని శు భ్రంగా ఉంచడంలో భాగంగా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పురుషులకు, మహిళలకు వేరువేరుగా మూత్రశాలల నిర్మాణానికి ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. వ్యాపారులకు, మార్కెట్ కు వచ్చే ప్రజలకు ఈ మూత్రశాలలు ఎంతో సౌకర్యంగా ఉంటాయని, ఈనెల 26వ తేదీ నాటికి పనులు పూర్తిచేసి ప్రారంభించేందుకు సిద్ధం చేసేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. అనంతరం నజురుల్ నగర్ లో సోలార్ ప్లాంట్ స్థల పరిశీలన చేసి అధికారులతో పలు సూచన సలహాలు చేశారుఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ తహసిల్దార్ కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, మున్సిపల్ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# న్యాయవాది కుమారుడి జన్మదిన వేడుకలలో పాల్గొన్న పాత్రికేయులు

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి, జనవరి**



**08( ప్రజా జ్యోతి )**కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని ప్రముఖ న్యాయవాది కొబ్రగాడే కిషోర్ కుమారుడి పుట్టినరోజు వేడుకలు జిల్లా కేంద్రంలో బుధవారం రోజున ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో పాత్రికేయులు ఆర్టీఐ రత్నం తిరుపతి, జాడే శ్రీనివాస్, దుర్గం భీంరావు, కృష్ణపల్లిసురేష్. జర్నలిస్టులు  వివిధ శాఖ అధికారులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా న్యాయవాది కొబ్రగాడే కిషోర్ మాట్లాడారు మానవ మనుగడకు,ప్రగతి కి ఈ దేశ ప్రజాస్వామ్య ప్రభుత్వానికి నాలుగు స్తంభాలుగా ఉన్న వ్యవస్థ ల్లో జర్నలిజం (ఫోర్త్ ఎస్టేట్) అనేది ప్రధాన మైనదిగా ఉందన్నారు. ప్రజాస్వామ్య ప్రభు త్వానికి ఈ నాలుగు స్తంభా లు చాలా అవసరం అన్నారు. శాసన రంగం, పాలనా రంగం, న్యాయశాఖ,